క్లుప్తంగా

నియామకం


కుంచపు శ్రీను

ఖమ్మం మామిళ్లగూడెం: వడ్డెర సంఘం ఖమ్మం రూరల్ మండల కన్వీనర్‌గా కుంచపు శ్రీను నియమితులయ్యారు. ఈ మేరకు ఖమ్మంలో జరిగిన సమావేశంలోజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బత్తుల వీరబాబు, కుంచపు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకన్న, రాష్ట్ర నాయకులు డేరంగుల బ్రహ్మం, చల్లా హనుమంతు, సోమరాజు, బి.నాగేశ్వరావు, టి.వెంకటనారాయణ, తిరుమలరావు, తమ్మిశెట్టి పరుశురాం, డేరంగుల రామారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కిరణ్‌కుమార్


నియామక పత్రాన్ని అందిస్తున్న సంతోష్

ఖమ్మంరూరల్: యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని తీర్థాలకు చెందిన బానోత్ కిరణ్‌కుమార్‌ను నియమిస్తు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎడ్లపల్లి సంతోష్ తెలిపారు. బుధవారం ఈమేరకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేసినట్లు తెలిపారు.

ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక


శివనాగశేష్, మల్లికార్జున్

కామేపల్లి: కామేపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. కొత్తలింగాల గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎన్నుకోగా.. మండల అధ్యక్షుడిగా కొమ్మినేని శివనాగేశ్, ప్రధాన కార్యదర్శిగా మేకల మల్లికార్జున్, ఉపాధ్యక్షుడిగా షేక్ ఇబ్రహీం, కోశాధికారిగా బండి గురునాథ్, గౌరవ అధ్యక్షుడిగా గుండ్ల సుధాకర్‌ను ఎన్నుకున్నారు. గుండ్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ప్రెస్ క్లబ్‌ను ఎన్నుకోగా.. కార్యవర్గ సభ్యులుగా చిలుముల రమేష్,రాయల భిక్షమయ్య తదితరులున్నారు.

ఫ్రిజ్, కుందులు వితరణ


ఫ్రిజ్ అందిస్తున్న సలీం దంపతులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 11వ డివిజన్ ఇందిరానగర్ సెంటర్ శ్రీ మైసమ్మ అమ్మవారి దేవస్థానానికి షేక్ సలీం, షాహిన్ దంపతులు దేవాలయానికి ఫ్రిజ్, కుందులు వితరణగా అందించారు. మంగళవారం దేవాలయ ఈఓ కాముని శ్రీకాంత్‌కు మంచినీళ్ల సౌకర్యం కోసం రూ.30 వేలు విలువైన ఫ్రిజ్, అమ్మవారి దీపారాధనకు రూ.23వేల విలువైన వెండి కుందులు అందజేశారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

రఘునాథపాలెం: మండలంలోని కోయచలకలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోయచలక, బంజారా, శివాయిగూడెం గ్రామాల్లోని మొత్తం 641 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి గంగాధర్ తెలిపారు. సిబ్బంది సత్యనారాయణ, సంతోష్, మల్లేశ్వరి, ప్రసాద్, మోహన్, సర్వేశ్వరరావు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	23	బచ్చలికూర	5
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	2
పచ్చిమిర్చి	36		10
కాకర	40	చుక్కకూర	2
బీర	46		10
దొండ	22	తోటకూర	2
పొట్లకాయ	30		10
చిక్కుడు	100	గోంగూర	2
గోరుచిక్కుడు	36		10
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	50		30
క్యారెట్	36	పుదీన	1
క్యాప్సికం	70		20

-ఖమ్మం వ్యవసాయం

సైరన్ సెగ..!



నగరంలో అనధికార సైరన్ల మోత

- ట్రాఫిక్ నిబంధనలు బేఖాతరు
- స్టేటస్ సింబల్‌గా భావిస్తూ వాహనాలకు సైరన్లు
- నియంత్రణ లేకపోవడంతో రెచ్చిపోతున్న ఆకతాయిలు
- అయోమయంలో ప్రజానీకం

ఖమ్మంవన్‌టౌన్: ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని ఆస్పత్రులకు చేర్చే అంబులెన్స్‌.. సీఎం లేదా మంత్రుల(వీవీఐపీలు) పర్యటనలో సైరన్ ఉన్న వాహనాలను వాడడం పరిపాటి. ఆయా సమయాల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా మిగతా వాహనదారుల వాహనాల పక్కకు తొలగేందుకు ఈ విధానం అమల్లోకి వచ్చింది. అయితే ఇదంతా గతం! ఎందుకంటే.. ప్రతి ఒక్కరూ వీఐపీల్లాగా భావిస్తూ వాహనాలకు సైరన్లు పెట్టుకుని తిరిగేస్తున్నారు. రాజకీయం చేస్తూ ఓ కారు ఉంటే చాలు.. ఇక దానికి సైరన్ తగిలించుకుని రాకపోకలు సాగిస్తున్నారు. అసలు వీఐపీలు ఎవరు.. షో కోసం ఎవరు సైరన్ బిగించుకున్నారో తెలియక ప్రజలు తికమకపడుతుండగా.. ఒక్కోసారి అంబులెన్స్ వచ్చినా పట్టించుకోని పరిస్థితులు ఎదురవుతున్నాయి.

రాజకీయ నాయకుడైతే చాలు...

రాజకీయాల్లోకి రంగప్రవేశం చేసిన చిన్నపాటి నాయకుడైతే చాలు తనకు అంతా క్షణాల్లో జరిగిపోవాలి అన్నట్లుగా కొందరి తీరు ఉంటోంది. నాయకులు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాల్సింది పోయి.. తమకు తాము వీఐపీల్లా భావిస్తూ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

అయోమయంలో ప్రజలు

సైరన్ మోతలతో ప్రజలు విసుగు చెందుతూనే అయోమయానికి గురవుతున్నారు. అసలే పెరుగుతున్న వాహనాల శబ్ధకాలుష్యంతో ఇబ్బంది పడుతుండగా.. ఇప్పుడు ఈ సైరన్ల మోత ఏంటని చికాకు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఎప్పుడైనా మంత్రులు వచ్చినప్పుడు లేదంటే అంబులెన్స్‌ల సైరన్ గ్రామాల్లో ఎంపీటీసీ మొదలుకుని సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్ వరకు ఇష్టారాజ్యంగా వాహనాలకు సైరన్ తగిలించుకుని రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఖద్దరు ధరిస్తే చాలు ప్రొటోకాల్ తమకేమీ అవసరం లేదన్నట్లు భావిస్తూ.. తమ వాహనానికి సైరన్ ఉండాల్సిందేనని అనుకుంటున్నట్లు తెలుస్తోంది.

నియంత్రణ కరువు..

అలాగే నేటి యువత తమ బైక్‌లకు సైలెన్సర్లను తొలగించి ప్రధాన సెంటర్లలో మోత మోగిస్తున్నారు. దీంతో అటుగా ప్రయాణించే వాహనదారులు భయభ్రాంతులకు గురవుతూ.. కిందపడి గాయాలపాలవుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఇటువంటి ఆకతాయిల ఆగడాలపై పోలీసులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



మాత్రమే వినిపించే పరిస్థితులు పోయి... ఇప్పుడు నిరంతరం సైరన్ల శబ్దంతో ఎవరు అసలో.. ఎవరో నకిలీనో తెలియక గందరగోళం నెలకొంటోంది. ఇకనైనా అధికారులు స్పందించి వీఐపీలు, అంబులెన్స్‌లు మాత్రం సైరన్లు వినియోగించేలా పర్యవేక్షించాలని పలువురు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆకతాయిలు మరింత రెచ్చిపోయే ప్రమాదముందని చెబుతున్నారు.

ఏం జరుగుతుందో అర్థం కాదు..



వైరా రోడ్డులో ఎక్కువ ఆస్పత్రులు ఉండడంతో నిరంతరం అంబులెన్స్‌ల తాకిడి ఉంటుంది. దీనికి తోడు ఆకతాయిలు, చోటామోటా నాయకులు వాహనాలకు సైరన్లతో తిరుగుతుండడంతో ఏకాగ్రత దెబ్బతినడంతో పాటు వినికిడి శక్తి కూడా తగ్గిపోతోంది. అధికారులు ఈ అంశంపై తక్షణమే దృష్టి సారించాలి.

– తాళ్లూరి నర్సింహారావు, మెడికల్ షాపు నిర్వాహకుడు

అందరూ వీఐపీలే...



గత పదేళ్లుగా ఈ సైరన్ల కల్చర్ బాగా పెరిగింది. ప్రతి ఒక్కరూ వీఐపీల్లా భావిస్తూ తమ పనులే ముఖ్యమన్నట్లు సైరన్ వాహనాలతో తిరుగుతున్నారు. దీనికి వెంటనే చెక్ పెట్టకపోతే ఆకతాయిలు మరికొందరు వాహనాలకు సైరన్లు బిగించే అవకాశముంది. అధికారులు ఈ విషయంలో స్పందించి విస్తృతంగా తనిఖీలు చేపట్టాలి.

– పేర్ల మధు, దళిత సంఘం నాయకుడు

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళి


పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మం మామిళ్లగూడెం /ఖమ్మం లీగల్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహానికి బీసీ సంఘం నాయకులు మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ తెలంగాణలో తొలి బహుజన రాజ్యస్థాపకుడు పాపన్న గౌడ్ అని తెలిపారు. నాయకులు అమరగాని వెంకన్నగౌడ్, కూరాకుల నాగభూషణం యాదవ్, పగడాల నాగరాజు యాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు మేకల సుగుణరావు, బిచ్చాల తిరుమలరావు, షేక్ షకీనా తదితరులు పాల్గొన్నారు. అలాగే, బీజేపీ ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యాన నాయకులు పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు నంబూరి రామలింగేశ్వరావు, దిద్దుకూరి వెంకటేశ్వరరావు, శ్యాంరాథోడ్, రేఖ సత్యనారాయణ యాదవ్, సరస్వతి, నర్సింహారావు, కిరణ్, వీరూగౌడ్, చంద్రశేఖర్, మాధవ, రమేష్ పాల్గొన్నారు. ఇక తెలంగాణ గౌడసంఘం ఆధ్వర్యాన పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పించగా.. జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్‌తో పాటు సంపటి వెంకటేశ్వర్లు గౌడ్, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస్‌గౌడ్, రమేష్, దుర్గాప్రసాద్, కృష్ణ, ఉపేందర్, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, కోటి, నరేందర్ పాల్గొన్నారు. అంతేకాక ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యాన బార్ అసోసియేషన్ హాల్‌లో పాపన్నగౌడ్ వర్ధంతి నిర్వహించగా కొల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి


ఆందోళన చేస్తున్న గ్రామస్తులతో నాయకులు

రఘునాథపాలెం: మండలపరిధిలోని పువ్వాడ నగర్ పంచాయతీలో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఈమేరకు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్‌తో నిరసన వ్యక్తం చేసి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, ముఖ్యంగా కొత్త కాలనీ ప్రజలకు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే మిషన్ భగీరథ పైపులైన్‌లకు నీరు అందించాలన్నారు. లేనిపక్షంలో దశల వారిగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్‌కె.సైదులు, నాగుల్‌మీరా, కూచిపూడి నరేష్, మాచర్ల సైదులు, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, ఖాజాబీ, వెంకటనారాయణ, నగేష్, సుభద్ర, కనకలక్ష్మి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో బచ్చోడు విద్యార్థి ప్రతిభ


రాఘవ

తిరుమలాయపాలెం: జవహర్ నవోదయ విద్యాలయ ఫలితాలలో మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన విద్యార్థి అంగిరేకుల రాఘవ ప్రతిభ చాటి సీటు సాధించాడు. గ్రామానికి చెందిన రమణ కుమారుడు రాఘవ మండలంలోని దమ్మాయిగూడెంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యనభ్యసిస్తుండగా.. మంగళవారం విద్యార్థిని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

సమాచారం

బచ్చోడులో క్రికెట్ పోటీలు ప్రారంభం

తిరుమలాయపాలెం: మండలంలోని అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ సందర్భంగా.. స్టార్ యూత్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న క్రికెట్, వాలీబాల్, షటిల్ వంటి క్రీడా పోటీలను మంగళవారం కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్రీడాకారులు స్నేహభావంతో క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జక్కుల యాదగిరి, గొర్రెపాటి రమేష్, ఆమంచి దయాకర్, గుర్రపాటి రవీందర్ అనపర్తి కొండలు, పులిపలుపుల రమేష్, ఎన్నబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సబ్ స్టేషన్ 11 కేవీ సహకారనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-3 ఏఈ ఆపరేషన్స్ బి.తావుర్యా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో కవిరాజ్‌నగర్ రోడ్ నంబర్ 9, 10లలో ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సహకారనగర్, వీడీవోస్ కాలనీ, గట్టయ్య సెంటర్, బోడేపూడి స్థూపం, నూతన మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంతాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నేడు పొన్నేకల్‌లో క్రికెట్ టోర్నమెంట్

కామేపల్లి: పొన్నేకల్ గ్రామంలో బోడేపూడి ఫౌండేషన్ ఆధ్వర్యాన కామేపల్లి, కారేపల్లి, గార్ల, డోర్నకల్ మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను బుధవారం నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి, బోడేపూడి ఫౌండేషన్ నిర్వాహకుడు బోడేపూడి రాజా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

11, 14న మహనీయుల జయంతి ఉత్సవాలు


సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 11, 14వ తేదీన మహాత్మాజ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఖమ్మంలో నిర్వహించనున్నట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల, ప్రజాసంఘాల ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ రాజశేఖర్ తెలిపారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ జయంతి ఉత్సవాలకు ఈ నెల 5న పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటుకు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వెంకటరమణ, చైతన్య, రాంబాబు, రంజిత్‌నాయక్, వరలక్ష్మి, కృష్ణవేణి, గోవిందమ్మ, ఊర్మిళ, హనుమంతరావు, వెంకటరామయ్య, ప్రవీణ్, వంశీ పాల్గొన్నారు.

16న జిల్లా న్యాయవాద సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నిక

ఖమ్మంలీగల్: ఈనెల 16న జిల్లా న్యాయవాద సహకార సంఘంలో నలుగురు డైరెక్టర్ల ఎన్నిక కోసం ఎన్నికల అధికారి గుద్దేటి రమేష్ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. గత నెల 28న నిర్వహించిన న్యాయవాదుల సహకార సంఘం వార్షిక సమావేశంలో ఎన్నికల అధికారిగా రమేష్‌ను నియమించారు. ఎన్నికలను బార్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహిస్తామని ఎన్నికల అధికారి వివరించారు. ఎన్నికల్లో పోటీ చేసే వారు నామినేషన్లు ఈ నెల 4 నుంచి 6 వ తేదీ వరకు అందజేయాలని సూచించారు. కాగా, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా కొప్పుల రవికుమార్ వ్యవహరించనున్నారు.

స్నేహ భావానికి ప్రతీక.. ఇఫ్తార్


ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ఖమ్మంమామిళ్లగూడెం/ఖమ్మంవన్‌టౌన్: స్నేహ భావానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు దోహదపడతాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి తుమ్మల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జావిద్, ఎండీ ముస్తఫా, సీటీ గ్రంథాలయ చైర్మన్ ఎండీ అశ్రిఫ్‌తో పాటు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ..

ఖమ్మంవన్‌టౌన్: నగరంలో చార్టెడ్ అకౌంటెంట్ మందకృష్ణ తల్లి పొట్లూరి శేషుకుమారి, సామినేని రామచంద్రయ్యలు ఇటీవల మృతి చెందగా వారి ఇళ్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, మిక్కిలినేని నరేందర్, నాయకులు సాధు రమేష్‌రెడ్డి తదితరులున్నారు.

'తాండ్ర' గెలుపునకు కృషి చేయాలి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ధర్మారావు, వినోద్‌రావు, సత్యనారాయణ తదితరులు

ఖమ్మం మామిళ్లగూడెం/కూసుమంచి: ఖమ్మం బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు పిలుపునిచ్చారు. ఖమ్మంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమానికి ప్రధాని మోదీ నేతృత్వాన ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలను వివరించాలని సూచించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, అభ్యర్థి వినోద్‌రావు మాట్లాడుతూ ఈసారి కూడా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇందులో ఖమ్మం స్థానం కూడా ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా కేంద్రం అమలుచేసే పథకాలతో రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అలాగే, కూసుమంచి మండలం పాలేరులో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో వినోద్‌రావు మాట్లాడుతూ తనను గెలిపిస్తే జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈసమావేశాల్లో నాయకులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నంబూరి రామలింగేశ్వరావు, అల్లిక అంజయ్య, సత్యనారాయణ, శ్యాంరాథోడ్, మేకల సంతోష్‌రెడ్డి వెంకట్, భద్రం, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, వీరెల్లి రాజేష్, ఏపూరి నాగేశ్వరావు, తక్కెళ్లపల్లి నరేందర్‌రావు, వెంకటనర్సయ్య, నున్నా రవి, గుండా శ్రీనివాసరెడ్డి, చావా కిరణ్, గడ్డం వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి


కాంగ్రెస్ బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నేలకొండపల్లి: బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు వాగ్దానాలతో యువతను మోసం చేశాయని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మార్తి కోటి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉపాధి చూపకుండా పూర్తిగా నిర్వీరం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అదే విధంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా కోటి, జిల్లా ఉపాధ్యక్షుడిగా నరేష్‌లు ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో నాయకులు యాతాకుల శ్రీనాథ్, గొలుసు పవన్, ధనావత్ సంతోష్, కడియాల నరేష్, భూక్యా బాలాజీ, షేక్ రఫీ, గందు లింగరాజు, కుక్కల ముఖేష్, గొర్రె మహిత్, అఖిల్, చిలకల లింగయ్య, కాలపాంగు వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి తోలకంపై గ్రామస్తుల నిరసన


ఆందోళనకారులతో మాట్లాడుతున్న పోలీసులు

నేలకొండపల్లి: గ్రామంలో సర్వీస్ రోడ్డుకు కాకుండా ప్రైవేట్ అవసరాలకు మట్టి తరలిస్తున్నారని మండలంలోని పైనంపల్లి వాసులు ఆరోపించారు. పైనంపల్లిలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా గ్రామంలో సర్వీస్ రోడ్డుకు మట్టి తోలాలని స్థానికులు కొన్నాళ్లుగా కోరుతున్నారు. అయితే, మట్టి సరిపడా లేదని చెబుతుండగా.. ఇప్పుడు ప్రైవేట్ అవసరాలకు తరలిస్తున్నట్లు తెలియడంతో మంగళవారం పనులను అడ్డుకుని కోదాడ-ఖమ్మం రహదారిపై రాస్తారాకో చేశారు. దీంతో పోలీసులు చేరుకుని వారికి నచ్చచెప్పి ఆందోళన విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో యడవల్లి తిరపయ్య, గోవర్ధన్, రేఖ బద్రి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల కూల్చివేతపై మంత్రులు స్పందించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సలాం

ఖమ్మంమయూరిసెంటర్: నగర పరిధి పువ్వాడ ఉదయ్‌నగర్‌లో పేదల ఇళ్ల కూల్చివేతపై జిల్లా మంత్రులు, కలెక్టర్ మౌనం వీడి స్పందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదలపై అరాచకాన్ని మానుకోవాలని, ఓ పథకం ప్రకారం ఖమ్మం నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. గత అధికారులు, ఇప్పుడున్న అధికారులపై విచారణ జరిపించాలని, నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చూస్తుంటే పాత సారా కొత్త సీసాతో వచ్చినట్లుందని విమర్శించారు. పేదలకు ఇచ్చిన ప్లాట్లను వాళ్లకే అప్పగించి, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్‌కె. చానా, యానాలి సాంబశివారెడ్డి, జ్వాలా నర్సింహారావు, ఎండీ రెహమాన్, డి.శేఖర్, పిచ్చయ్య, ఖాసీం, పాషా తదితరులు పాల్గొన్నారు.

మినహాయింపు ఇవ్వాలని డీఈఓకు వినతి


డీఈఓకు వినతిపత్రం సమర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు


కామేపల్లి: డీఈఓకు వినతిపత్రం అందిస్తున్న టీఎస్‌టీటీఎఫ్ నాయకులు

ఖమ్మం సహకారనగర్/కామేపల్లి: ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలను విన్నవించి పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంగళవారం డీఈఓ సోమశేఖర శర్మకు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ నేపథ్యాన పదవీ విరమణకు సమీపాన ఉన్నవారికి, రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్నవారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి టెన్త్ స్పాట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు కోరగా.. నాయకులు కట్టా శేఖర్‌రావు, శంకర్‌రావు, ఎండీ ఉస్మాన్ అలీ, ప్రభాకర్, శ్రీరామ్‌మూర్తి, సునీత, కమల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావులు కోరగా.. బుర్రి వెంకన్న,రంజాన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అనారోగ్య సమస్యలున్న ఉపాధ్యాయులకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరానాయక్ కోరగా.. రాష్ట్ర ఉపాధ్యక్షుడు లకావత్ రాందాస్‌నాయక్, జిల్లా అధ్యక్షులు మంగ్య నాయక్, ప్రధాన కార్యదర్శి పాపాలాల్, కిషన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.